
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 248 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 20 జులై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 248 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 20 july 2024 PAGES : 8 PRICE : 5/-

## కిడ్నీ ముఠా.. గుట్టురట్టు

- ఐదు రాష్ట్రాల్లో కిడ్నీలు అమ్ముతున్న ముఠా..
- ఒక మహిళా డాక్టర్‌తో సహా ఏడుగురు వ్యక్తులు అరెస్ట్
- బంగ్లాదేశ్‌కు చెందిన కొంత మంది అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం
- కిడ్నీ అమ్మకాల రాకెట్ నిర్వహిస్తున్న ఐదు రాష్ట్రాలైన ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు దాడులు




## విండోస్ సమస్యను పరిష్కరించాం

- 10 బ్యాంకులపై మైక్రోసాఫ్ట్ విండోస్ ప్రభావం: ప్రకటించిన ఆర్బీఐ
- ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన ఆర్బీఐ
- ఇది కేవలం స్వల్ప అంతరాయమేనని వెల్లడి
- వాటిలో కొన్ని ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపిన ఆర్బీఐ





## ఖజానా నిండాలని కోరుతూ..
# ఆరు రొట్టెలు వదలండి

- రొట్టెల పండుగలో పాల్గొనే భక్తులు.. అవొక ఆరు రొట్టెలు వదలండి..
- రొట్టెలు పంచుకోవడం, కోర్కెలు తీరడం, ప్రార్థనలు చేయడం భాగంగా రొట్టెల పండుగ గొప్పది
- కోర్కెలు తీరిన తర్వాత మళ్లీ వచ్చి మరొకరికి ఇవ్వడం నమ్మకం
- రాకెట్ లాంచ్ చేయాలన్నా దేవుడిని ప్రార్థించి చేస్తున్నాం
- కోర్కెలు కోరుకుని, మళ్లీ వచ్చే ఏడాది వచ్చి మొక్కులు తీర్చుకోవాలి
- బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్
- రొట్టెల పండుగకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తామని హామీ
- ఈ దర్గా అంటే తనకు ఎంతో నమ్మకం ఉందని వ్యాఖ్య



**నెల్లూరు**

నెల్లూరులో రొట్టెల పండుగను సందడిగా నిర్వహిస్తున్నారు. దీనికి పెద్ద సంఖ్యలో జనాలు హాజరవుతున్నారు. దీనికి 20 లక్షల మంది వరకూ వస్తారని అంచనాగా ఉంది. ఈ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. రొట్టెల పండుగ వద్ద భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు నారాయణ, ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ప్రశాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. బారాషహీద్ దర్గా చరిత్ర చాలా గొప్పదని అన్నారు. భక్తులు నమ్మకం మరింత గొప్పదన్నారు. బారా షాహీ దర్గా అంటే తనకు కూడా నమ్మకమని పేర్కొన్నారు. " రొట్టెలు పంచుకోవడం, కోర్కెలు తీరడం, ప్రార్థనలు చేయడం భాగంగా రొట్టెల పండుగ గొప్పదని పేర్కొన్నారు. కోర్కెలు తీరిన తర్వాత మళ్లీ వచ్చి మరొకరికి ఇవ్వడం నమ్మకం" అని పేర్కొన్నారు. సర్వమత సమ్మేళనాన్ని ఇక్కడ చూడవచ్చని చంద్రబాబు - మిగతా 3లో



## పార్టీ బలోపేతంపై జనసేనాని ఫోకస్

- ఎన్నికల ఫలితాల తర్వాత జనసేన పార్టీని ఏపీలో బలమైన రాజకీయ శక్తిగా చూస్తున్నారు
- ముఖ్యంగా యువత మద్దతు జనసేనకు ఎక్కువుగా ఉంది
- మరోవైపు మహిళల ఓటు బ్యాంకు పవన్ కళ్యాణ్ పార్టీకి అధికంగానే ఉంది
- ప్రస్తుతం తన పార్టీని బలపర్చేందుకు ప్రణాళికలు
- ఓవైపు ప్రభుత్వంలో తన మార్క్ పాలనను చూపిస్తున్న పవన్ కళ్యాణ్
- పార్టీ క్యాడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ

**అమరావతి**

రాష్ట్రప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూనే.. రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టారు. ఎన్నికల ముందు వరకు జనసేనను చులకనగా చూసినవారంతా.. ఎన్నికల ఫలితాల తర్వాత జనసేన పార్టీని ఏపీలో బలమైన రాజకీయ శక్తిగా చూస్తున్నారు. ముఖ్యంగా యువత మద్దతు జనసేనకు ఎక్కువుగా - మిగతా 3లో

## తెలంగాణలో రేవంత్ చేసినట్టే...
## ఏపీలో రుణమాఫీ చేయాలి



- తెలంగాణ సర్కార్‌కు అభినందనలు
- ఏపీలో రుణమాఫి ఎందుకు చేయ్యరు
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి
- తెలంగాణలో రుణమాఫీ చేయడంపై షర్మిల హర్షం
- ఏపీ రైతులు అన్ని విధాలుగా చితికిపోయారని వ్యాఖ్య
- రుణమాఫీ చేసి ఆదుకోవాలని విన్నపం

**విజయవాడ**

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన వరం రుణమాఫీ అని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల కొనియాడారు. రుణమాఫీతో రైతుల కళ్లలో ఆనందం తిరిగి వచ్చిందని చెప్పారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విధంగానే ఏపీ ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. 15 ఏళ్ల క్రితం దేశ వ్యాప్తంగా ఒకే విడత రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల వేళ - మిగతా 3లో



## మ్యాన్యువల్ బ్యాకప్ సిస్టమ్‌తో పరిస్థితి చక్కదిద్దుతాం

- ప్రయాణీకుల ఇబ్బందులు అర్థం చేసుకున్నాం
- పాసింజర్లు వీలైనంత త్వరగా సురక్షితంగా ప్రయాణాలు పూర్తిచేసుకునేలా శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నాం
- పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

## ఏపీలో అటవిక పాలన
# కొనసాగుతోంది

- ఢిల్లీ వెళ్లి ఏపీలో రాష్ట్రపతి పాలన అడుగుతాం
- వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- ఈ నెల 24న ఢిల్లీలో సింబాలిక్ ప్రొటెస్ట్ చేపడతామని వెల్లడి
- రాష్ట్రపతి, ప్రధాని మోదీ, అమిత్ షాలను కలుస్తానని వివరణ
- ఏపీలో జరుగుతున్న దాడులు, శాంతిభద్రతల పరిస్థితుల గురించి దేశమంతా తెలిసేలా నిరసన
- రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ సానుభూతిపరులను ఇలాగే చంపుతామని సందేశం పంపినట్టుంది



**వినుకొండ**

రాష్ట్రంలో ప్రజలకు పథకాలు అమలు చేయని చంద్రబాబు, వీటన్నింటి నుంచి దృష్టి మరల్చేందుకు ప్రజల్లో భయాందోళనలు సృష్టించే కార్యక్రమాలకు తెరలేపారని వైసీపీ అధ్యక్షుడు జగన్ అన్నారు. చంద్రబాబు ఈ మాదిరిగా దాడులు చేస్తూ, అన్యాయాలు చేస్తూ, దిగజారిన రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. "కచ్చితంగా వీటిపై నిరసన తెలియజేస్తాం. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించే సమయంలో తప్పకుండా అడ్డుతగులుతాం. రాష్ట్రంలో శాంతిభద్రతలపై గవర్నర్ ను నిలదీస్తూ, వైసీపీ గళం విప్పుతుంది. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ ఢిల్లీ వెళ్లి బుధవారం (జులై 24) నాడు సింబాలిక్ ప్రొటెస్ట్ చేపడతారు. ఏపీలో జరుగుతున్న దాడులు, శాంతిభద్రతల పరిస్థితుల గురించి దేశమంతా తెలిసేలా ఈ నిరసన కార్యక్రమం ఉంటుంది. అందులో భాగంగానే, ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్ మెంట్ - మిగతా 3లో

# ఏపీలో అటవిక పాలన కొనసాగుతోంది

-మొదటిపేజీ తరువాయి

అడిగాం. అమిత్ షా, రాష్ట్రపతి అపాయింట్ మెంట్ కూడా తీసుకుంటాం. వీళ్లందరినీ కలిసి రాష్ట్రంలోని పరిస్థితులపై వివరిస్తాం. ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అనే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళతాం" అని జగన్ స్పష్టం చేశారు.

**టీడీపీ వ్యక్తే హత్య చేశాండంటున్న జగన్**

వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం వైసీపీ అధినేత జగన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అటవిక పాలన కొనసాగుతోందని అన్నారు. గత 45 రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, ఏ సామాన్యుడ్ని అడిగినా ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవనే చెబుతున్నారని పేర్కొన్నారు. టీడీపీ వాళ్లయితే చాలు... వారు ఎవరినైనా కొట్టొచ్చు, ఎవరి ఆస్తులైనా ధ్వంసం చేయొచ్చు, ఎవరినైనా హత్య చేయొచ్చు, ఎవరిపైనైనా హత్యాయత్నం చేయొచ్చు, వారు ఏం చేసినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తారు, బాధితులపైనే కేసులు పెడతారు అనే నీచ సంస్కృతి ఇవాళ రాష్ట్రంలో రాజ్యమేలుతోందని జగన్ వ్యాఖ్యానించారు. "చంద్రబాబు నాయుడి గారిని ఒకే ఒక్కటి అడుగుతున్నా. ఈ 45 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయి. 300కి పైగా హత్యాయత్నాలు జరిగాయి. టీడీపీ వాళ్ల వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. ఇళ్లలో చొరబడుతున్నారు, ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు, షాపులు కాల్చివేస్తున్నారు, వైసీపీ సానుభూతిపరుల చీనీ తోటలు నాశనం చేస్తున్నారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవికాకుండా... 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇదీ. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని చెప్పడానికి వినుకొండలో రషీద్ హత్య ఘటనే



ఉదాహరణ. ఇంతకుముందు ఇక్కడ రవిశంకర్ రెడ్డి అని మంచి ఎస్పీ ఉండేవాడు. కానీ ఎన్నికల వేళ వీళ్లకున్న పలుకుబడితో ఆయనను తప్పించేశారు. ఆ తర్వాత వీళ్లకు కావాల్సిన బిందు మాధవ్ అనే అధికారిని తెచ్చుకున్నారు. ఈ బిందు మాధవ్ ఎంతటి అన్యాయస్తుడు అంటే, ఎన్నికల సంఘమే స్వయంగా జోక్యం చేసుకుని అతడ్ని తప్పించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఎన్నికల సంఘమే మలికా గార్గ్ అనే మంచి ఆఫీసర్ ను తీసుకువచ్చింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఆఫీసర్ ను కూడా పంపించివేశాడు. ఆ తర్వాత వీళ్లకు కావాల్సిన శ్రీనివాస్ అనే ఎస్పీని తెచ్చుకున్నారు. ఆ ఎస్పీ వచ్చిన రెండు మూడు రోజుల్లోనే ఈ హత్య జరిగింది. అత్యంత దారుణంగా, నడిరోడ్డుపై, అమాయకుడైన వ్యక్తిని అతి కిరాతకంగా నరికి చంపడం ప్రజలందరూ చూశారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ సానుభూతిపరులను ఇలాగే చంపుతామని సందేశం పంపినట్టుంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 కూడా పత్రికల ముసుగులో దిగజారిపోయాయి. హత్య చేసిన జిలానీ బైక్ ను గతంలో వైసీపీ వాళ్లు కాల్చేశారట... అందుకే ఈ హత్య జరిగిందని ఈనాడులో దిక్కుమాలిన అబద్ధం రాశారు. నిజంగా ఇవి పేపర్లా, టీవీ చానళ్లేనా? సిగ్గుతో తలదించుకోవాలి. వాస్తవానికి ఆ బైక్ ఆసిఫ్ అనే వైసీపీ మద్దతుదారుడిది. అప్పట్లో తన బైక్ తగలబెట్టారంటూ ఆసిఫ్ టీడీపీ నేతలపై కేసు పెట్టాడు. జరిగిన ఇన్సిడెంట్ ఇదీ. అది కూడా ఈ ఏడాది జనవరి 17న ఆ ఘటన జరిగింది. వ్యక్తిగత కారణాలతోనే హత్య జరిగిందని పోలీసులు కూడా సహకారం అందిస్తున్నారు" అంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పార్టీ బలోపేతంపై జనసేనాని ఫోకస్..

-మొదటిపేజీ తరువాయి

ఉంది. మరోవైపు మహిళల ఓటు బ్యాంకు పవన్ కళ్యాణ్ పార్టీకి అధికంగానే ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో జనసేన కీలక భూమిక పోషించింది. ఈ ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన పార్టీ వచ్చే ఎన్నికల నాటికి తన బలాన్ని రెట్టింపు చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. దీర్ఘకాలిక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్.. తన పార్టీకి చట్టసభల్లో ప్రాతినిధ్యం లభించడంతో.. ప్రస్తుతం తన పార్టీని బలపర్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఓవైపు ప్రభుత్వంలో తన మార్క్ పాలనను చూపిస్తున్న పవన్ కళ్యాణ్.. పార్టీ క్యాడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. మరోవైపు తన పాలనతో ప్రజల మ ప్రశంసలు అందుకుంటున్నారు. ఈక్రమంలో మరింతమంది సామాన్య ప్రజలను తన పార్టీలో చేర్చుకునేందుకు జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**పది రోజుల పాటు..**

జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం జులై 18న ప్రారంభమైంది. ఈ మెంబర్ షిప్ డ్రైవ్ జులై 28వరకు కొనసాగనుంది. జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకునే సభ్యులకు అనేక ప్రయోజనాలను పార్టీ కల్పిస్తోంది. సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి రూ.5లక్షల బీమా ప్రయోజనాన్ని అందిచనుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 6.47 లక్షల క్రియాశీల సభ్యులు ఉండగా.. వీటి రెన్యూవల్‌తో పాటు కొత్త సభ్యులను చేర్చుకోవడంపై జనసేన దృష్టిపెట్టంది. కొత్తగా 9లక్షల క్రియాశీల సభ్యత్వాలు చేయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సంవత్సరం క్రియాశీల సభ్యత్వాల సంఖ్యను పెంచుకోవడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జనసేనాని అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేసుకోవడానికి మంచి అవకాశంగా జనసేన భావిస్తోంది.

**చేరికలపై ఫోకస్..**

జనసేన పార్టీని సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు చేరికలపై దృష్టిపెట్టాలని జనసేనాని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎటువంటి రిమార్కులేని కూటమిలో భాగస్వాములుగా లేని పార్టీల నుంచి నాయకులను జనసేనలో చేర్చుకోవాలనే ఆలోచనలో అధినేత ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్థానికంగా ఉన్న నాయకులతో పాటు కొత్తవాళ్లను చేర్చుకోవడం ద్వారా రానున్న ఐదేళ్లలో జనసేనను బలమైన రాజకీయ శక్తిగా మార్చాలనే ఆలోచనలతో ఆ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు మండల స్థాయి కమిటీలను పూర్తిస్థాయిలో వేయడంతో పాటు.. బలమైన నాయకులను జిల్లా అధ్యక్షులుగా నియమించనున్నట్లు తెలుస్తోంది.

# బడ్జెట్ పై ఏపీ ఆశలు

**విజయవాడ :** మరో 3 రోజులు మాత్రమే గడువు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అసలు సిసలు పరీక్ష. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత చంద్రబాబు కేంద్రంలో బీజేపీకి వచ్చిన మెజారిటీ సంఖ్యను చూసి చాలా ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే కేంద్రం నుంచి సహాయ సహకారాలు అవసరం. అయితే చంద్రబాబు మద్దతు అవసరం కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఉంది. దీంతో ఆయన అనుకున్నది అనుకున్నట్లు వర్క్ అవుట్ అవుతుందని అంచనా వేసుకుంటూ కొంత ముందుకు వెళుతున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నా, అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తి కావాలన్నా అప్పులు చేసి చేయడం కుదరదు.. అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరం అవుతుంది. అది ఏ స్థాయిలో అంటే వేల కోట్ల రూపాయలు రెండు ప్రధాన ప్రాజెక్టులకు అవసరమవుతాయి. అప్పుడే అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తవుతాయి. భవనాలను నిర్మించాలన్నా, ప్రాజెక్టు పూర్తి చేయాలంటే నిర్వాసితులకు పరిహారం దగ్గర నుంచి అనేక సమస్యలు చంద్రబాబు గడప ముందే వెయిట్ చేస్తున్నాయి. వీటన్నింటినీ దాటుకుని ముందుకు వెళ్లాలంటే మోదీ ప్రభుత్వం నుంచి భారీ స్థాయిలో రాష్ట్రానికి నిధులు




చేరాల్సిన అవసరం ఉంది. అందుకే చంద్రబాబు రెండోసారి ఢిల్లీ వెళ్లి కేవలం కీలకనేత అయిన అమిత్ షాను కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించి వచ్చారు. ఈ నెల 23వ తేదీన కేంద్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ పై చంద్రబాబు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గడచిన పదేళ్లలో కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేకంగా మోదీ ప్రభుత్వం కేటాయింపులు జరిపింది దాదాపు శూన్యమనే చెప్పాలి. జగన్ తన ఐదేళ్లలో నిధుల విషయాన్ని పెద్దగా ప్రస్తావించకపోయినా సంక్షేమ పథకాలకు సంబంధించి అప్పులకు అనుమతులు తీసుకుంటూ నెట్టుకొచ్చారు. కానీ చంద్రబాబు విషయం అలా కాదు. చాలా హామీలను అమలు చేయాల్సి ఉంది. రానున్న కాలంలో వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వచ్చే అవకాశముంది. ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కినా ఎక్కవచ్చు. వీరితో పాటు అనేక వర్గాలు ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని వెయిట్ చేస్తున్నారు తప్పించి తమ డిమాండ్లను సాధించడం కోసం వెనక్కు తగ్గే అవకాశం లేదు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రధానవర్గాల డిమాండ్లను నెరవేర్చడం చంద్రబాబుకు కత్తిమీద సామే అవుతుంది. ఇక అమరావతిలో భవననిర్మాణాలు పూర్తి చేయాలన్నా కేంద్రం నుంచి పెద్దయెత్తున నిధులు అవసరమవుతాయి. రైతు కుటుంబాలు చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని ఆశతో ఎదురు చూస్తున్నారు. పోలవరం పూర్తి చేసి తన సామర్థ్యాన్ని నిలబెట్టుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బడ్జెట్ లో సరైన నిధులు కేటాయింపులు జరిగితే బాబు హ్యాపీ. లేకుంటే మాత్రం ఆయన విమర్శకులకు, విపక్షాలకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది. అందుకే ఆయనకు ఈ 3 రోజుల సమయం మాత్రం టెన్షన పడక తప్పదంటున్నాయి పార్టీ వర్గాలు. మరి మోదీ చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ పై పడుతుందా? లేదా? అన్నది ఈ నెల 23వ తేదీన తేలనుంది.

## సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజమౌళి నియామకం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి అడుసుమిల్లి రాజమౌళి నియమితులయ్యారు. రాజమౌళి కొన్నిరోజుల కిందటే కేంద్రం నుంచి డిప్యుటేషన్ పై ఏపీకి వచ్చారు. రాజమౌళి ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయిన ఆయన నేడు ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. ఏపీకి చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి. రాజమౌళి... సీఎం కార్యదర్శిగా పనిచేయడం ఇదే ప్రథమం కాదు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కార్యదర్శిగా వ్యవహరించారు. 2015 నుంచి 2019 వరకు ఆయన సీఎంవోలో పనిచేశారు.

## తెలంగాణలో రేవంత్ చేసినట్టే... ఏపీలో రుణమాఫీ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ చేసిన వాగ్దానం సాకారమయిందని... తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రైతుల తలసరి అప్పులో తొలి స్థానంలో ఉన్న ఏపీలో రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అన్ని విధాలుగా చితికిపోయిన రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు.

15 ఏళ్ళ క్రితం, ఒకే దఫాలో దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసి అన్నదాత పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల నిబద్ధత చూపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. మళ్ళీ నిన్న తెలంగాణలోని రేవంత్ రెడ్డి సారథ్యంలో అని ఏపీసీసీ ఛీఫ్ షర్మిల రెడ్డి అన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ఆలోచన, ఆదర్శాలకు అనుగుణంగా, ఇంకెప్పుడు అని వెక్కిరించే నోళ్లు మూస్తూ, కాంగ్రెస్ సర్కారు అందించిన రైతు రుణమాఫీ వరం చరిత్ర గర్వించే రోజు. రైతు కళ్ళల్లో ఆనందం తిరిగి తీసుకువచ్చే క్షణం. ఇది తి రాహుల్ గాంధీ ఎన్నికల వేళ చేసిన వాగ్దానం సాకారమైన రోజు. తెలంగాణ సర్కారుకు మనస్ఫూర్తిగా నా అభినందనలు.

మరి నేడు, ఆంధ్రప్రదేశ్ లోని కూటమి సర్కారును డిమాండ్ చేస్తున్నాం. రైతుల తలసరి అప్పులో, దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో రైతు రుణమాఫీ ఎందుకు చెయ్యరు. సుమారు 2,45,554 రూపాయల రుణం ప్రతి రాష్ట్ర రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతోంది. గడచినా దశాబ్దంలో అటు కరువు, తుఫానులు, ఇటు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కారుల నిర్లక్ష్యం, వెరసి రాష్ట్ర వ్యవసాయం సర్వనాశనం అయిపోయింది. మరి డబుల్ ఇంజిన్ సర్కారు నడుపుతున్న మీరు, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయకూడదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గర్వంగా చెప్పగలము. కూటమి సర్కారును అడుగుతున్నాం, రైతు రుణమాఫీ చేయండి, అన్ని విధాలుగా చితికిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రైతులకు చేయూతనివ్వండి. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యత అనుకోవాలని అన్నారు.

## ఖజానా నిండాలని కోరుతూ.. ఆరు రొట్టెలు వదలండి

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. రాకెట్ లాంచ్ చేయాలన్నా దేవుడిని ప్రార్థించి చేస్తున్నామని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పండుగలో సర్వమత సమ్మేళనాన్ని చూడొచ్చని అన్నారు. రొట్టెల పండుగకు అంతర్జాతీయ గుర్తింపుని తీసుకొస్తామని చెప్పారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని.... అయినా, సంపద సృష్టిస్తామనే నమ్మకం ఉందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావాలని... ఖజానా నిండాలని కోరుకుంటూ ఆరు రొట్టెలు వదలాలని చెప్పారు.

ఎవరికి నమ్మకమైన దేవుడిని, వారు ప్రార్థించాలని సీఎం పేర్కొన్నారు. కోర్కెలు కోరుకుని, మళ్లీ వచ్చే ఏడాది వచ్చి మొక్కులు తీర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. 20 లక్షల మంది భక్తులు రొట్టెలు పండుగకు వస్తున్నారన్నారు. రూ.5 కోట్లు నిధులు కేటాయించామని.. రొట్టెల పండుగకి అంతర్జాతీయ గుర్తింపు తెస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పుల్లో ఉందని... సంపద సృష్టిస్తామనే నమ్మకం ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావాలని.. ఖజానా నిండాలని ఆరు రొట్టెలు వదలాలని చంద్రబాబు సూచించారు.

## అన్ని శాఖలకు నిధుల కొరత

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వానికి ఏడాది రెండేళ్ల వరకు ఆర్థికంగా ఒడిదుడుకులు తప్పేలా లేవు. సంపద సృష్టి అన్నది ఓవర్ నైట్‌లో సాధ్యమయ్యే పని కాదు. వాటి ఫలితాలు రావడానికి వేచి చూడాల్సిన పరిస్థితి. దీంతో ఆర్థికంగా ముందుకెళ్లడం అంత ఈజీగా కనిపించడం లేదు. ఇప్పటికే ఆయా శాఖల్లో నిధుల కొరత వేధిస్తోంది. తాజాగా మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించిన పురపాలక శాఖ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ శాఖ ఖజానాను గత సర్కార్ పూర్తిగా ఖాళీ చేసిందని ఆరోపించారు మంత్రి నారాయణ. కనీసం వసతులు కల్పించేందుకు కూడా డబ్బులు లేవన్నారు. నిధులకోసం సీఎం చంద్రబాబును విజ్ఞప్తి చేశామని నారాయణ చెప్పారు.మరోవైపు ఇటీవల ఢిల్లీ వెళ్లిన మంత్రి సత్యకుమార్? కేంద్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా, పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్‌యాదవ్‌లను కలిసి రాష్ట్రానికి సాయం చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. నిధుల కొరతను ఢిల్లీ పెద్దలకు వివరించారు. అలాగే మానవ వనరులపై పెరిగిన వ్యయాన్ని భరించడానికి వీలుగా రూ. 1,000 కోట్లు అందించాలని కేంద్ర పెద్దలను కోరారు.ప్రస్తుతం ఉన్న ఆర్థిక వనరులతో రాష్ట్రాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకువెళ్లడం కత్తి మీద సాము. అయితే సీఎంగా సుధీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. తన ఎక్స్‌పీరియన్స్ ఉపయోగించి.. స్మూత్‌గా ముందుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇటు సంక్షేమాన్ని.. అటు అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందించేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్ కొనుగోలును బ్యాన్ చేశారు. అధికారులు ఆర్భాటాలకు వెళ్లకుండా.. ఉన్నంతలో సర్దుకోవాలని సంకేతాలిచ్చారు. మొత్తంగా ఆర్థిక ఇబ్బందులను ఒక్కొక్కటి సెట్ చేసుకునే ముందుకు వెళ్తోంది ఏపీ ప్రభుత్వం. 2024 జూన్‌తో ముగుస్తున్న పౌర సౌకర్యాల ప్రాజెక్టు గడువును మరోసారి రెండేళ్లపాటు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు (ఏఐఐబీ)ని కోరినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రతి ఇంటికి 24 గంటలపాటు తాగునీరు అందించడానికి, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, మురికి నీటి కాలువలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2019 నుంచి 2024 మధ్య వదిలివేసిన పనులను పూర్తి చేయాల్సి ఉందన్నారు మంత్రి.

# నిధులండి...బాబు నిధులు...

**విజయవాడ :** పదవుల కంటే.. నిధులే ముఖ్యం. కేంద్రంలో మన రోల్ ఏంటన్నదాని కంటే.. కేంద్రప్రభుత్వం నుంచి మనం ఏం తెచ్చుకుంటున్నామనేదే కీలకం. నవ్యాంధ్ర దేశంలోనే టాప్‌లో ఉండాలి. విభజన తర్వాత దెబ్బతిన్న స్టేట్‌ను.. దేశంలోనే ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. ఇదే ఎజెండాతో పనిచేస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో కీలకంగా ఉన్న చంద్రబాబు.. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి పెద్దఎత్తున నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కేంద్రబడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు రెండువారాల వ్యవధిలోనే రెండోసారి ఢిల్లీలో పర్యటిస్తున్న చంద్రబాబు.. గత పర్యటనలోనే ప్రధాని మోదీతో పాటు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్తో భేటీ అయ్యి.. విజ్ఞప్తులు ఇచ్చారు. ఈ నెల 4, 5న ఢిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. ఏపీకి ఏం అవసరం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటి.. కేంద్రం అందించాల్సిన సాయం ఏంటనే దానిపై కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వివరించారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడాని కంటే ముందు చంద్రబాబు వరుసపెట్టి ఢిల్లీలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇక ఇప్పటికే వైసీపీ పాలనలో ఏపీ అప్పుల పాలైందని గత ఐదేళ్లలో రాష్ట్ర అప్పులు 13లక్షల కోట్లకు పెరిగాయని చెబుతున్నారు చంద్రబాబు. ఇదే విషయాన్ని కేంద్ర పెద్దల దగ్గర ప్రస్తావించి మెరుగైన సాయం అందించాలని విజ్ఞప్తులు చేస్తోంది ఏపీ ప్రభుత్వం. స్పెషల్ స్టేటస్ కోసం ఎప్పటినుంచో అటు బీహార్, ఇటు ఏపీ డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పుడు ఆ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న జేడీయూ, టీడీపీ.. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేలో కీలకంగా ఉన్నాయి. దీంతో ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతున్నాయి. అయితే స్పెషల్ స్టేటస్ ఇచ్చే అవకాశం లేకపోవడంతో భారీగా ఆర్థిక లబ్ది చేకూరేలా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని అటు నితీశ్‌కుమార్, ఇటు చంద్రబాబు కోరుతున్నట్లు తెలుస్తోంది.సీఎం చంద్రబాబు మెయిన్‌గా పోలవరం, అమరావతిపై ఫోకస్ పెట్టారు. పోలవరం పూర్తి చేస్తే తాగు, సాగు నీళ్లు అందించొచ్చు. అమరావతి అభివృద్ధికి అడుగులు పడితే పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే పోలవరం ప్రాజెక్టు పనుల్లో స్పీడు పెంచాలని అధికారులను ఆదేశించారు చంద్రబాబు. కేంద్రం నుంచి పోలవరం ప్రాజెక్టు పనులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని మోదీని కలిసినప్పుడు కోరారు. ఇక అమరావతి అభివృద్ధి కోసం ప్రభుత్వ భవనాల నిర్మాణం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఆర్థిక సాయం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలని కోరుతున్నారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే బడ్జెట్‌లో ఏపీకి అదనపు కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.రోడ్లు, అండర్‌పాస్‌లు, బ్రిడ్జిలు, తాగు, సాగు నీటిప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలనేది చంద్రబాబు రిక్వెస్ట్. అంతేకాదు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీని ఏపీకి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. దుగరాజపట్నం పోర్ట్ అభివృద్ధికి సహకరించడంతో పాటు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తులు అందజేశారు. లేటెస్ట్ హస్తిన టూర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి.. విభజన సమస్యలు పరిష్కరించాలని కోరే అవకాశం ఉంది. ఇతర రాజకీయ అంశాలపైనా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ 9,10లోని అంశాలు పరిష్కారం అయితే..ఆ శాఖల పేరుతో బ్యాంకుల్లో ఉన్న నిధులను వాడుకోవచ్చని భావిస్తున్నారు చంద్రబాబు.కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. మొదటిసారి పెడుతున్న బడ్జెట్ ఇది. మరో వారం రోజుల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనుంది కేంద్రం. ఈనేపథ్యంలో ఎన్డీయే సర్కార్‌లో కీలకంగా ఉన్న నితీశ్‌కుమార్, చంద్రబాబు ఇద్దరు నిధుల కోసం పట్టుబడుతున్నారు. అయితే బీజేపీ కూడా ఈ ఇద్దరు నేతల ప్రతిపాదనలను, డిమాండ్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. కోరినన్ని నిధులు ఇవ్వకపోయినా.. చెప్పుకోదగ్గ స్థాయిలోనే బడ్జెట్ కేటాయింపులు ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ఈసారి కాకపోయిన రాబోయే నాలుగేళ్లలో అయినా దశలవారిగా కావాల్సిన నిధులను తెచ్చుకుని ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఫిక్స్ అయింది ఏపీ సర్కార్

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఎర్రచందనం దొంగలను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 19)

క్రొమరోలు మండలం అక్కపల్లి గ్రామ సమీపంలో ఎర్రచందనం తరలిస్తున్న ముగ్గురిని తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల కారులో 25 లక్షల రూపాయలు విలువచేసే 28 ఎర్రచందనం దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలానే ఎర్రచందనం దుంగలను తరలించేందుకు ఉపయోగించిన కారును సీజ్ చేశామని వెల్లడించారు. ప్రస్తుతం పట్టుబడ్డ ఎర్రచందనం దొంగలకు తమిళనాడు స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లుగా విచారణలో గుర్తించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ సురేష్ కుమార్ శుక్రవారం తెలిపారు. పట్టుబడ్డ దొంగలను రిమాండ్ కు తరలిస్తున్నామని తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పారు.

# ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)



వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదించడం సిగ్గుచేటు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదన్నారు. సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ టిడిపిపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ ది అని అన్నారు. వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే. వైసీపీ హయాంలో హతుడు రషీద్ నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై ఆనాడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా? నాడు జగన్ చేసిన పాపానికి మూల్యం ఒక వ్యక్తి నిండు ప్రాణం. వైసీపీ హయాంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. నాడు ప్రతిపక్ష నేతల్ని బయట తిరగకుండా అడ్డుకున్న పిరికిపంద జగన్ అని దుయ్య బట్టారు. గతంలో రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా బాధిత కుటుంబాలను ప్రతిపక్ష నేతలు పరామర్శించకుండా పోలీసులను అడ్డుపెట్టుకొని జగన్ నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. కానీ నేడు టిడిపి పాలనలో జగన్ స్వేచ్ఛగా తన పర్యటనలు తాను చేసుకుంటున్నారు. టీడీపీ, వైసీపీ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలని ఆయన విన్నవించారు. జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలని, లేదంటే ప్రజలే జగన్‌ని శాశ్వతంగా రాజకీయాలు మానిపిస్తారని స్పష్టం చేశారు.

# కాసుల కోసం కక్కుర్తి

- ప్రతి పనికి ఒక రేటు
- ప్రజల సొమ్ముతో చెలగాటం
- కాసులు ఇస్తేనే కదులుతున్న ఫైళ్లు
- సింగరాయకొండ గ్రామపంచాయతీ ఆఫీసులో ఇదీ తంతు
- అధికారులు వాటాలు పంచుకునే విషయంలో విభేదాలు
- అవినీతికి పాల్పడే అధికారులకు ఇక్కడ పోస్టింగులు
- పొత్తులు కుదరక బజారుకెక్కుతున్న వైనం
- రచ్చకెక్కుతున్న కార్యదర్శులు, గుమస్తాలు
- సింగరాయకొండ పంచాయితీ అధికారుల తీరు మారదా?
- ప్రశ్నిస్తున్న ప్రజానీకం



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 19)

అమ్మ పుట్టిల్లు మేనమామకు తెలియదా, ఇంటి దొంగని ఈశ్వరుడు కూడా పట్టుకోలేడా అన్నట్లుగా ఉంది సింగరాయకొండ గ్రామపంచాయతీ అధికారులు తీరు చూస్తుంటే. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండో స్థానంలో సింగరాయకొండ మేజర్ పంచాయితీ రెండో స్థానం విజయం సాధించడం రాష్ట్ర చరిత్రలో ఎంతో పేరు ప్రతిష్టలు ఈ గ్రామపంచాయతీ సాధించింది అదే స్పీడ్ తరహాలోనే అంత అవినీతి కంపు ఇక్కడ రచ్చకెక్కింది. ప్రతి పనికి ఇక్కడ అధికారులు ప్రజల వద్ద నుంచి అందిన కాడికి దండుకుంటారని గ్రామపంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రతి పనికి ఒక రేటు :** అధికారులు అడిగిన దానికి ఇవ్వకపోతే వారికి సంబంధించిన ఫైలు కదలదు. ప్రధానంగా ఆది నుంచి ఈరోజు వరకు సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యదర్శులకు, గుమస్తాలకు మధ్య జరుగుతున్న అవినీతి సొమ్మును పంచుకునే విషయంలోనే వారికి వారికి సంబంధించిన వాటాలు పంచుకోవడం కుదరక అధికారుల అవినీతి రచ్చకెక్కుతుందని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఇక్కడ ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. అడిగినంత అధికారికి ఇవ్వకపోతే వారి మీద అగ్గి మీద గుగ్గిలం అవుతుంటారని స్థానికుల్లో చర్చ నడుస్తుంది. (తరువాయి 4లో...)

# అయ్యప్ప స్వామి సేవలో మాజీమంత్రి శిద్దా కుటుంబం

## అన్నదానంకు రూ.4 లక్షల విరాళం చెక్కు అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)

కేరళ రాష్ట్రం ప్రముఖ పుణ్య క్షేత్రం శబరిమల సన్నిధానంలో వేంచేసి వున్న హరిహర సుత అయ్యప్ప స్వామి వారిని రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్, ఎమ్. శివరామ్‌లు దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. శుక్రవారం ఉదయం జరిగిన స్వామి వారి నెయ్యాభిషేకం, రాత్రి జరిగిన స్వామి వారి విశేష పుష్పాభిషేకంలో శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రావన్ కోర్ దేవస్థానం అధికారులు మాజీమంత్రి శిద్దా రాఘవరావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేసారు. అనంతరం సన్నిధానంలో (తరువాయి 4లో...)

# మట్టి తవ్విన చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు గల్లంతు

## ఒకరి మృతదేహం లభ్యం

### గల్లంతైన మరో వ్యక్తి కోసం గాలింపు ముమ్మరం

### గజ ఈతగాళ్లను రంగంలోకి దింపిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జులై 19)



సరదా తెచ్చిన తంటా జాతీయ రహదారి పక్కన ఉన్న చెరువులో ఈతకి వెళ్లిన యువకులలో ఒకరు మృతి చెందగా మరొకరు గల్లంతయ్యారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మట్టి తీసిన చెరువులో ఈతకి వెళ్ళారు. ఈతకు వెళ్లిన ఇద్దరి గల్లంతు అయ్యారు. గల్లంతైన వారిలో ఒకరి మృతదేహం



దొరికింది. మరొకరి ఆచూకీ కోసం పోలీసులు గజ ఈత గాళ్లను రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. ఈతకి వెళ్లిన వారు వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన వెంకటేష్ (22), నవీన్(22)గా గుర్తించారు. గల్లంతయిన వారిలో నవీన్ మృతదేహం లభ్యం కాగా వెంకటేష్ మృతదేహం ఆచూకీ కోసం పోలీసులు గజ ఈతగాల్ల సహాయంతో గాలింపు చర్యలు మొదలు పెట్టారు.

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహార భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 19)

నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గురుకులం అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చీమకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత రామతీర్థం బ్యాలెన్సింగ్ రిజర్వాయరును సందర్శించి, ఇన్ టెక్ వెల్ మరియు పంప్ హౌస్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్‌లో వున్న నీటి లభ్యత, రిజర్వాయర్ నుండి వాటర్ డిస్ట్రిబ్యూషన్ విధానాన్ని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఈ మర్ధన్ అలీ, ఇరిగేషన్ ఎస్ఈ మురలీకృష్ణ, ప్రాజెక్ట్స్ ఎస్ఈ అబుత్ అలీం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం చీమకుర్తిలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గురుకులంలో వున్న విద్యార్థినుల అడ్మిషన్ వివరాలను, హాజరు రిజిస్టర్స్, వంట సరుకుల నాణ్యత, భోజనం నాణ్యత ను, కిచెన్ లో పరిశుభ్రతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వండిన ఆహారం పరిమాణంలను ప్రిన్సిపాల్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆహారం వండే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు (తరువాయి 4లో...)



# ప్రధాని మోదీ సారథ్యంలో భారతదేశం బలోపేతం

### బీజేపీలో చేరిన ఏపీసిపిడిసిఎల్ మాజీ డైరెక్టర్ జిల్లెల్లమూడి రమాదేవి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)

ఏపీసిపిడిసిఎల్ మాజీ డైరెక్టర్ జిల్లెల్లమూడి రమాదేవి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆమెకు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లెల్లమూడి రమాదేవి మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నానని అన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల వైసీపీ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలలో బలమైన దేశంగా భారతదేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నిలిపారని , ఆయన సారథ్యంలో బిజెపి పార్టీ ఇంకా బలోపేతం అవుతుందని, ఈ దేశంలో పేదలకు అమలు చేస్తున్న పథకాలు అయన పాలన నచ్చి బీజేపీలో చేరడం జరిగిందన్నారు. బీజేపీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు నమోదు

### కొండపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 19)

కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో జోరువానలో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలను నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ నమోదు చేశారు. నూతన సభ్యత్వం తీసుకునే వారికి, పునరుద్ధరణ సభ్యత్వం చేసుకునేవారికి అవగాహన కల్పిస్తూ, జనసేన సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఒక పండుగ వాతావరణంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు పొన్నలూరు మండలంలో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 19)



వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పాత్రికేయులు, మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇవ్వకుండా వారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు అన్నారు. సమాజ అభివృద్ధికి సమస్యలను ప్రభుత్వానికి తెలియచేయడం పరిష్కరించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. వారికి విజయ సాయి రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయము లో పాత్రికేయులకు సంఘీభావం తెలుపుతున్నట్లు భవనాసి వెంకట రామాంజనేయులు తెలిపారు.

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహార భోజనం అందించాలి









పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తెలియజేయాలని కలెక్టర్, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డార్మెంటరీ ను, డైనింగ్ హాల్, హ్యాండ్ వాష్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫామ్ లు, కిట్లు తదితరమైనవి అందాయా లేదా అని విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన ఉండాలన్నారు. గురుకులంలో విద్యాభ్యాసం చేసే విద్యార్థినీలలో పౌష్టికాహారలోపం లేకుండా ఉండేలా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ పిన్సిపాల్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట చీమకుర్తి తహసిల్దార్ సురేష్, మునిసిపల్ కమీషనర్ ఈశ్వర్ రాజు, తదితరులు వున్నారు.

# కాసుల కోసం కక్కుర్తి

**చేయకుండానే చేసినట్లు**

ప్రధానంగా ఇంటి పన్ను పేరు మార్చాలంటే కచ్చితంగా సదరు పన్ను ఇంటి పేరు మార్చుకునే వ్యక్తి అధికారులు అడిగినంతా ఇవ్వాల్సిందే. అదే తరహాలోనే పంచాయతీ ప్రజల నుంచి వసూలు చేస్తున్న సొమ్మును ట్రెజరీలో జమ చేస్తారు. అనంతరం ఏదో ఒక సాకు, వంకలు చూపి ఆ డబ్బులు ట్రెజరీ నుంచి విత్ డ్రా చేసి పనులు చేయకుండానే చేసినట్లుగా రికార్డులు రాసుకుని ఆ నగదును తమ తమ జేబుల్లోకి నింపుకుంటారని, గ్రామపంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు.

**ఎవరి వాటా వారిదే..!**

ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక వ్యక్తి ఇక్కడ ప్రజలకు, అధికారులకు మధ్య పెత్తనం చేస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ వారధిలా ఉంటాడని గ్రామపంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎవరి వాటా వారిది. ఒకవేళ ఒక అధికారి ఎవరైనా సరే వాటా ఎక్కువ పంచుకుంటే ఇంకొక అధికారి వెంటనే రచ్చకెక్కుతాడు. మధ్య వ్యక్తిగా ఉన్న ఒక వ్యక్తి ఇక్కడ రాజకీయ వ్యవహారం నడిపిస్తుంటాడని ప్రజలు చెప్పుకుంటున్నారు. అయితే ఇప్పటికే లక్షల రూపాయల్లో పంచాయతీ నిధులు ఆనాటి నుంచి ఈనాటి వరకు పక్కదారి పట్టించారని సంబంధిత శాఖ అధికారులకు గ్రామపంచాయతీ నుంచి పలువురు వ్యక్తులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు కూడా చేశారు. దానిపై విచారణ అధికారులుగా ఇద్దరు అధికారులని జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టమని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అవినీతిని బయటకు తీయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడిన అధికారులకు వత్తాసు పలుకుతుంటే ఇక న్యాయం ఎక్కడ జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇతర జిల్లా అధికారులైతే బెటర్**

సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయంపై అవినీతికి పాల్పడిన అధికారుల పూర్తిచిట్ట బయటకు రావాలంటే ఇతర జిల్లాలకు సంబంధించిన ప్రభుత్వాధికారులను ఇక్కడ విచారణ అధికారులుగా నియమించినట్లయితే వాస్తవ విషయాలు బయటకి వస్తాయని గ్రామపంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక వ్యక్తి కనుసన్నలోనే అధికారుల మధ్య అటు ఇటు మాటలు నడపడం అధికారుల మధ్య చిచ్చు పెట్టడం లాంటివి జరుగుతున్నాయని అందువల్లనే ఈ గ్రామపంచాయతీకి చెడ్డ పేరు వస్తుందని గ్రామపంచాయతీ ప్రజల ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా విచారణ అధికారులుగా ఇతర జిల్లాలకు సంబంధించిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్తులని ఇక్కడ విచారణ అధికారులుగా నియమించినట్లయితే వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయని రాజకీయ విశ్లేషకులతో పాటు గ్రామపంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు.



# అయ్యప్ప స్వామి సేవలో మాజీమంత్రి శిద్దా కుటుంబం

అయ్యప్ప దీక్షా స్వాములకు దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి మాజీమంత్రి శిద్దా రాఘవరావు రూ.4 లక్షల విరాళం చెక్కు ద్వారా ఆలయ ముఖ్య అధికారి వి.కృష్ణ కుమార్‌కు అందజేశారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)

ఒంగోలులోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సందర్శించారు. స్టేషన్‌లోని పలు గదులు, రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో వివిధ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. టౌన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకున్న చర్యలను సమీక్షించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని,తగినన్ని బారికేడ్స్, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, టౌన్‌లో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మోడీపై సైలెన్సర్లపై నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరియు వాహనధారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్గించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు, సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట ట్రాఫిక్ సీఐ మాలకొండయ్య, ఎస్‌బి సీఐ రాఘవేంద్ర, సిబ్బంది ఉన్నారు.

# నీళ్లట్యాంకర్ ప్రారంభించిన టిడిపి నాయకులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 8 వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను గుర్తించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో నీటి సమస్య నివారణకు స్థానిక సీనియర్ న్యాయవాది, రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 19)

అధికారులు గ్రామ సమస్యలపై దృష్టి సాధించాలని ఎంపీపీ బండి లక్ష్మీదేవి, జెడ్పిటిసి బాపన్ రెడ్డి అన్నారు. మార్కాపురం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో తోట చందన పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు సైతం సమావేశంపై ఆసక్తి చూపలేదు. కేవలం సంతకాలకే పరిమితమయ్యారు. గతంలో జరిగిన పనులపై సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించారు. అనంతరం ఎంపీడీవో తోట చందన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్యం తాగునీరు వీధి దీపాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం మీడియా శాఖలపై చర్చించారు. ఇందుకు అన్ని శాఖ అధికారులు హాజరు కావాల్సి ఉన్న కొన్ని శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# కంభం వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాలి

### ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 19)



కనిగిరి నుంచి హనుమంతుడుపాడు వేములపాడు మీదుగా వయా కంభం వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఐదు మీటర్లకు ఒక గుంత ఉండే రోడ్డు కంభం రోడ్డు అని, పదేళ్ల కాలం నుండి ఈ రోడ్డును అభివృద్ధి చేసిన పాపాన పాలకులు పోలేదన్నారు. కనిగిరి నుండి కంభం గిద్దలూరు మార్కాపురం కర్నూలు తాడిపత్రి తదితర ప్రాంతాలకు నిరంతరం వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయని, కనిగిరి పరిధిలోని శంఖవరం నుంచి గ్రానైట్ వాహనాలు అధిక మొత్తం లోడుతో , ఈ క్రమంలో రోడ్డు పూర్తిగా గుంతల మయం అయిందని కనీసం గుంతలను కాస్త మట్టి వేసి పూడ్చే కార్యక్రమం కూడా నోచుకోలేదని గతంలో ఎన్నికైన ఎమ్మెల్యే ఎవరు? ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన పాపాన పోలేదన్నారు. ఓట్లు వేయించుకోవడం తప్ప ప్రజల సౌకర్యాలు ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అనేక యాక్సిడెంట్లు అయి ప్రయాణికులు హాస్పిటల్ పాలైన పరిస్థితి ఉందన్నారు. అనేకమంది కాళ్లు చేతులు విరగగా కొంతమంది ప్రాణాలు పోయిన పరిస్థితి కూడా ఉందన్నారు అయినప్పటికీ గెలిచిన గత ఎమ్మెల్యేలు ఇద్దరు పదేళ్ల కాలంలో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదు అన్నారు. రోడ్డు అభివృద్ధిలో భాగంగా అనేక సందర్భాలలో అధికారుల దృష్టికి మీడియా ద్వారా ప్రత్యక్షంగా సమస్యను తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యం చేశారని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యే ఈ రోడ్డు అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని చిన్నపాటి వర్షానికి పెద్ద పెద్ద నీటి కుంటలుగా నడిరోడ్డుపై ఏర్పడ్డాయని ప్రయాణికులు మోటార్ బైకులు ప్రమాదాలకు గురవుతున్నాయని తక్షణము స్పందించాలని విజ్ఞప్తి చేశారు.



# ఎంపీ విజయసాయిరెడ్డి పై చర్యలు తీసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 19)

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి జర్నలిస్టులు, మీడియా సంస్థల యాజమాన్యాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఎంఆర్‌వో ఆఫీసులో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎంపీ విజయసాయి రెడ్డి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. అనంతరం గిద్దలూరు సిఐ వీర సోమయ్యకు జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు నాయకులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన ఎంపీ స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి స్థాయి దిగజారి స్థాయి దిగజారి స్థాయిని మరిచి బజారు మనిషిలా జర్నలిస్టులు, మీడియా సంస్థల యాజమాన్యాలపై విషం కక్కుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా బహిరంగంగా దుర్భాషలాడడం తగదన్నారు. ఇటువంటి వ్యక్తి ఎంపీగా ఉండడానికి అనర్హుడన్నారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించేలా చూడాలని కోరారు.

# వరదన్నను కలవడం చాలా సంతోషంగా ఉంది





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 19)**

బీజేపీ సీనియర్ నాయకులు చిలుకోటి వరదయ్యను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. వరదన్నను కలవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. 1991 సారా వ్యతిరేక ఉద్యమంలో మహిళలకు మద్దతుగా జక్కా వెంకన్న, దశరథరామన్న తదితరులతో కలిసి పోరాడిన రోజులను మననం చేసుకున్నామన్నారు. పెద్దలందరూ సారా వ్యతిరేక ఉద్యమ జిల్లా కన్వీనర్‌గా నన్ను ముందు నిలిపి రాజకీయంగా ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చేలా ప్రోత్సహించారన్నారు. ప్రతిపక్ష పార్టీలతో కలిసి చేసిన అనేక ఉద్యమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నామన్నారు.

# నూతన కలెక్టర్‌ని కలిసిన వై పాలెం

## టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 19)**

ప్రకాశం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని తాగునీటి సమస్యలపై కలెక్టర్‌కి వివరించారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

# 25వ తేదీ వరకు డిగ్రీ లో అడ్మిషన్‌లకు గడువు




**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 19)**

మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఈ నెల 25వ తేదీవరకు అడ్మిషన్లు జరుగుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. యస్. సావిత్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఏ (పొలిటికల్ సైన్స్), బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బియస్సీ (కంప్యూటర్ సైన్స్), బియస్సి (బోటనీ, హార్టికల్చర్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ఇంటర్ పాసైన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఏడాది జరిగిన (ఆచార్య నాగార్జున యూనివర్సిటీ,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ) ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు అని తెలిపారు. ప్రిన్సిపల్ సావిత్రి మాట్లాడుతూ బోధనా పరంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డు సాధించిన అధ్యాపకులు భోధిస్తున్నారు అని తెలిపారు. చివరగా ఈ సదవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థినీ,విద్యార్థులు వినియోగించుకుని తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు.

# పోతురాజు కాల్వ ఆధునీకరణకు

# రెండు వైపుల రోడ్ల నిర్మాణం చేపట్టాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు విజ్ఞప్తి







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)**

ఒంగోలు నగరంలో గత ఇరవై ఐదు సంవత్సరాల పెద్ద సమస్య పరిష్కారం అవుతుందని ఎంతో ఆశగా ఎదురు చూశారు . నగర ప్రజలు అందుకు విరుద్ధంగా గతంలో పనులు జరిగింది. శుక్రవారం సాయంత్రం మంత్రి నారాయణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పోతురాజు కాల్వ సందర్శించారు. అభినందనలు త్వరలో పనులు మొదలు అవుతుందని నగర ప్రజలకి నమ్మకం కుదిరింది. నగర సమస్య పరిష్కారమవుతుందని, ఒక ప్రణాళిక రూపొందించినపుడు నాలుగు రకాలుగా ప్రజలకు ఉపయోగం జరగాలి.ఇప్పుడు జరిగిన పనుల వలన సమస్యపూర్తి స్థాయిలో పరిష్కారం జరగదని నగర ప్రజలు భావిస్తున్నారు సమస్య మరల గతంలో ఎలా ఉందో దానికి భిన్నంగా 30 శాతం మాత్రమే పరిష్కారం జరుగుతుంది. సమస్య పరిష్కారం జరగాలంటే పూర్తి స్థాయిలో ప్లాన్ రూపొందించాలి. ఆర్థిక అభివృద్ధి చెందాల్సిన స్లమ్స్ పోతురాజు కాల్వ ఆధునికీకరణ వలన నగర అభివృద్ధి జరగాలని కొల్లా మధు అభిప్రాయపడ్డారు. గతంలో రూపిందించిన ప్లాన్ పేదలకు మంచి జరిగే కంటే చాలా నష్టం జరుగుతుంది. ఉదాహరణకు గత మూడేళ్ల క్రితం తిరుపతి నగరంలో పదిరోజుల వర్షాలు వలన నగరం మొత్తం 12 అడుగులు నీళ్ళలో ఉండటం కారణం. ఒంగోలు నగరంలో కూడా రాబోయే కాలంలో ఇలాంటి వర్షాలు కురిస్తే తిరుపతి కంటే ఇంకా మునిగిపోయే అవకాశం ఉంటుంది . ఎందుకు అంటే ఎక్కడ కూడ ఆక్రమణలు తొలిగించకుండా ఓట్లు రాజకీయాలు ఆలోచన చేస్తే పేద ప్రజలు చాలా నష్ట పోతారు వాళ్ళు పేదలకు, నగర ప్రజలకు ఇబ్బందులు రాకుండా మంచి కోరే వారు అయితే ఇప్పటికైనా అన్ని విభాగాలు ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, నగర టౌన్ ప్లానింగ్ , నగర ప్రణాళిక విభాగం , ప్రైవేట్ ఇంజనీర్లు అధికారులతో సమావేశం నిర్వహించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే నగరం పర్యావరణం దెబ్బతినకుండా చూడవలసిన బాధ్యత జిల్లా యాంత్రంగానికి ఉంది. ఒక పని జరిగితే నాలుగు రకాలుగా ఉపయోగకం జరగాలి. అందులో రాబోయే కాలంలో నగరంలో నివాసం ఉంటున్న ప్రజలకు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం జరగాలి. దీని వలన చుట్టు ప్రక్కల 30 మురికి వాడల్లో నివాసం ఉంటున్న వారి ఆర్థికాభివృద్ధి పెరిగే విధంగా చూడాలి . అలాగే పర్యావరణం మెరుగు పడుతుంది. కాల్వల్లో పేరుకుని ఉన్న ప్లాస్టిక్ లేకుండా పోతుంది , ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది పర్యాటక ప్రదేశంగా మార్చవచ్చు. ఒంగోలు నగరంలో వర్షాలు వస్తే నగరం 30 శాతం మునిగి పోతుంది . అతి బారీ వర్షం వస్తే 50నుంచి 60 శాతం మునిగిపోతుంది. గత అనుభవం అందులో 30 కాలనీలు పేదలు నివాసం ఉండే ప్రాంతాలు ఉన్నాయి. అలాగే కర్నూలు రోడ్డు ప్రధానమైనది కూడా ముంపు ప్రాంతంగా ఉంది. ఇక్కడ చట్ట ప్రకారం ఇరిగేషన్ కాల్వలు , చెరువులు , ప్రాజెక్టుల స్థలాలు ఆక్రమించకూడదు కానీ ఒంగోలు నగరంలో పోతురాజు కాల్వ 50 మీటర్లు వెడల్పు ఉండవలసిన కాల్వ ఇప్పుడు కొన్ని చోట్ల 25 ,30 , మీటర్లు మాత్రమే మిగిలింది అని న్యూస్ పేపర్లో వార్తలు వస్తున్నాయి . నిజంగా అక్కడికి వెళ్ళి చూస్తే కనబడుతుంది. ఈ మధ్య కాలంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులు కాల్వ నిర్మాణం చేయాలంటే రెండు వైపుల ఉన్న ఆక్రమణలు తొలిగించాలి అని రెవెన్యూశాఖకు లేటర్ రాశారు. త్వరలో పరిష్కారం చేస్తామని రెవెన్యూశాఖ సమాధానం ఇరిగేషన్ ఉన్నతాధికారులకు సమాధానం చెప్పడం జరిగింది. ఈ మధ్య పత్రికలల్లో వచ్చింది. ప్రతి అంశం రాజకీయ కోణం , ఓట్ల కోణంలో చూస్తే ఒంగోలు నగరం అభివృద్ధి మారే పరిస్థితి ఉండదన్నారు.

### శాశ్వతంగా సమస్య పరిష్కారానికి..

పోతురాజు కాల్వ నగర పరిధిలో 7.5 కిలోమీటర్లు దూరం ప్రయాణిస్తుంది. రెండు వైపుల రోడ్డు నిర్మాణం జరిగితే నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అందుతుంది. 33 కాలనీల మధ్య అభివృద్ధి జరుగుతుంది. నగర ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుంది. దోమలు ,ఈగలు సమస్య తగ్గుతుంది. 7.5 కిలోమీటర్లు పొడుగున పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయగలిగితే స్లమ్స్‌లో నివాసం ఉంటున్న వారికి చాలా మందికి ఉపాధి అవకాశం కలుగుతుంది. పోతురాజు కాల్వ రెండు వైపుల 7.5 కిలో మీటర్ల వాకింగ్ ట్రాక్ విశాఖపట్నం సముద్రం తరహా లో వేయగలిగితే ప్రజల ఆరోగ్యం సమస్య తో పాటు చుట్టు ప్రక్కల పర్యాటక ప్రాంతం గా కాఫీ కేఫ్‌లు , ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతుంది. ఆ ప్రాంతాల్లో ఇరిగేషన్ , ఆర్ అండ్ బీ డిపార్ట్మెంట్ వారు రోడ్డు నిర్మాణం చేయగలిగితే నాలుగో వ్యాపార రోడ్డు గా వ్యాపార సంస్థలు కూడా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. నగరంలో వ్యాపార రోడ్డు ట్రంకురోడ్ , కర్నూల్ రోడ్లు , మంగమూరు రోడ్డులా పోతురాజు కాల్వ రెండు వైపుల రోడ్డు నిర్మాణం చేయగలిగితే నాలుగో వ్యాపార సంస్థ రోడ్డు గా అభివృద్ధి అవుతుంది. నగరపాలక సంస్థకు ఆదాయంతో పాటు స్లమ్స్‌లో ఆరోగ్యం కోసం చేస్తున్న ఖర్చులు కూడ తగ్గుతుంది స్లమ్స్ సంఖ్య కూడా తగ్గుతుంది.

భారీగా ఖర్చు తగ్గుతుంది కాల్వ వంకర్లు ఎక్కువగా ఉండకుండ అలాగే కొంత ప్రాంతం వైడల్పుగా కొంత ప్రాంతం తక్కువ వెడల్పు నిర్మాణం జరిగితే వరద ఎక్కువగా వచ్చినప్పుడు వెడల్పు తక్కువగా ఉన్న ప్రాంతం గండి పడే అవకాశం అలాగే ఆ ప్రాంతం ముంపుకి గురయ్యే అవకాశం ఉంటుంది. కల్వర్టులు నిర్మాణం చేసే దగ్గర కూడ లోతుగా ఉండాలి కానాలు వెడల్పు గా ఉండాలి. గట్టు మీద ఉన్న పేదలకు వేరే ప్రాంతాల్లో ఇళ్ళు నిర్మాణం చేసి ఇస్తే మీరు వాళ్ళకు మంచి చేసిన వారవుతారు. శంకుస్థాపన జరిగి ఐదేళ్లు గడుస్తున్నా 20 శాతం కూడ పనులు జరగలేదు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగితే ఒంగోలు నగరంలో ప్రత్యేక మైన ప్రదేశంగా నిలిచి పోతుంది.

గత గురువారం రాత్రి రాష్ట్ర మున్సిపల్ మంత్రి నారాయణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పోతురాజు కాల్వ ఆగిపొయిన పనులు పరిశీలించి ఇక్కడ కాల్వ ఆక్రమణలు గురి కావడం దాని మీద విచారణకు ఆదేశించారు. గత ఐదు రోజుల నుంచి విచారణ చేపట్టారు. అందుకు నగర ప్రజల తరుపున అభినందనలు తెలియజేస్తున్నామని నగర అభివృద్ధికి మీ ప్రయత్నం గొప్పదన్నారు.

# ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

## జులై 22న నిరసన కార్యక్రమాలకు పిలుపు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)**

గత రెండు నెలలకు పైగా ఉపాధి హామీ కూలీలు చేసిన పనులకు వేతనాలు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. బకాయిల విడుదల కోసం ఈ నెల 22న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలని, ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో ఉపాధికి నిధులు పెంచాలని కోరుతూ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాల అంజయ్య, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందని గుర్తు చేశారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిత్యం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతున్నదని దాన్ని కాపాడుకునేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలు పనిచేసిన రెండు వారాలకు ఒకసారి డబ్బులు ఇవ్వాలని, వేతనాలు ఇవ్వడం ఆలస్యం అయితే వడ్డీతో కూడా కలిపి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని అన్నారు. కాబట్టి గత 12 వారాలుగా ఆగిపోయిన వేతనాలకు వడ్డీతో కలిపి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు పని అడిగిన 15 రోజుల లోపు పని చూపించాలని, లేనిపక్షంలో వారికి నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టం చెబుతున్నా, దాన్ని ప్రభుత్వాలు దిక్కరిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలే చట్టాలను ధిక్కరించటం అమానుషమని అన్నారు. జూన్ 5వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ఆగిపోయాయని, ఇప్పటికీ అరకొరగానే జరుగుతున్నాయని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో మే, జూన్, జూలై మాసాలలో రెండు లక్షల మంది పైగా కూలీలు పనిచేస్తుండే వారిని తెలిపారు. వ్యవసాయ పనులు లేని కాలంలో లక్షలాదిమందికి ఈ చట్టం పనులు కల్పించేదని అన్నారు. సుమారు 45 రోజులుగా పనులు చూపకుండా పేదల కడుపు మాడ్చే విధంగా వ్యవహరించటం దుర్మార్గమని అన్నారు. పనైనా చూపాలి లేదా నిరుద్యోగ భృతి అయిన తక్షణం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పుల ఫలితంగా పని దినాలు కుదించబడుతున్నాయని, పనులు లేక పట్టణ ప్రాంతాలకు వలస వచ్చిన అక్కడ ఎటువంటి పనులు దొరకక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో పేదల కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా దేశ ఆర్థిక సంక్షోభాన్ని నివారించవచ్చని, పేదరికం నిర్మూలించవచ్చని అనేకమంది మేధావులు చెబుతున్నటువంటి సూచనలను కేంద్ర ప్రభుత్వం తలకెక్కించుకోవాలని వారు కోరారు. ఉపాధి హామీకి తగిన విధంగా నిధులు కేటాయించకపోతే పేదలను కదిలించి ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ నెల 22వ తేదీన బకాయిల విడుదల కోసం, ఉపాధి హామీ పనులు చూపాలని, బడ్జెట్లో నిధులు పెంచాలని జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రజలు విరివిగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ చెక్ పవర్ తొలగించే అధికారం డిపిఓకు లేదు

**పంచాయితీలలో అవినీతికి తనిఖీ అధికారులే బాధ్యులు**


**సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి వీర భద్రాచారి**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)**

రికార్డులు చూపలేదని, నిధులు దుర్వినియోగం అయ్యాయని సర్పంచులుకు షోకాజ్ నోటీసులు ఇచ్చి, చెక్ పవర్ తొలగించే అధికారం జిల్లా కలెక్టర్ పేరుతో అధికారాన్ని చెలాయించే జిల్లా పంచాయితీ అధికారికి లేదని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి వీర భద్రాచారి స్పష్టం చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో కార్యదర్శి వ్యవస్థ లేనపుడు మైనర్ పంచాయితీలలో మాత్రమే సర్పంచ్ భాధ్యుడని ఆయన గుర్తుచేస్తూ,నేడు ప్రతి గ్రామానికి కార్యదర్శి వ్యవస్థ వచ్చిన తర్వాత పరిపాలనా వ్యవహారాలతో పాటు,ఆర్థిక చెల్లింపులు, జమా ఖర్చుల నిర్వహణ ప్రభుత్వ నిభందనలు మేరకు చట్ట పరిధిలో నిర్వహించ వలసిన భాధ్యత కార్యదర్శిది మాత్రమేనన్నారు. ఇటీవల సింగరాయ కొండ మేజరు పంచాయితీ,ఉప్పుగుండూరు,అమ్మన బ్రోలు,దొడ్డవరం పంచాయితీలలో అందరూ యస్సీ, ఎస్టీ సర్పంచుల పై విచారణలు పేరుతో జిల్లా పంచాయితీ అధికారి ఉషారాణి తనకు లేని అధికారాన్ని సర్పంచులపై చూపిస్తున్న తీరు మార్చుకోవాలన్నారు. ఎవరో గ్రామంలోని వ్యక్తులు,ఇతర పార్టీల నాయకుల ఫిర్యాదులు పై స్పందిస్తున్న డీ.పీ. ఓ నిరంతరం తనిఖీ చేసి తప్పొప్పులను సరి చేయవలసిన కార్యదర్శులతోపాటు ఆయా మండలాల విస్తరణాధికారులు, ఎంపిడిఓ, డివిజనల్ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం పై ఎందుకు నోటీసులు, చర్యలు చేపట్టరని వీరభద్రాచారి డీ.పీఓ, జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించారు. నిత్యం మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న సిబ్బందికి నాయకత్వం వహిస్తున్న డీ.పీఓ సర్పంచుల జోలికి వస్తే సహించేది లేదన్నారు. రికార్డుల నిర్వహణ,భద్రత, పర్యవేక్షణ అధికారులకు చూపించ వలసిన బాధ్యత కార్యదర్శుల దన్న నిభందనలు తెలుసుకొని షోకాజ్ ఇవ్వాలని హితవు పలికారు. అవినీతి అధికారులను పోషిస్తున్న అధికారి జిల్లా పంచాయితీ అధికారి మాత్రమేనన్నారు.అవసరమైతే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 19)
భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. నెల్లూరు బారా షహీద్ దర్గాలో

**బారాషహిద్ దర్గా అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు**
**ప్రకటించిన సీఎం చంద్రబాబునాయుడు**
**అమరావతి నుంచి వర్చువల్‌గా రొట్టెల పండుగను వీక్షించిన సీఎం**
**భక్తులతో మాట్లాడిన సీఎం**
**పాల్గొన్న రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం,**
**ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి, వేమిరెడ్డి**

రొట్టెల పండుగ ఏర్పాట్లు, పండుగకు విచ్చేసిన భక్తులతో, సీఎం చంద్రబాబు అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడారు. రొట్టెల పండుగ ఘన చరిత్రను క్లుప్తంగా వివరించి, రొట్టెల పండగ గొప్పతనంపై భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముందుగా పలు విషయాలను మంత్రి నారాయణ సీఎంకి తెలియజేశారు. ఈ సందర్భంగా దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లను మంజూరు చేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. అదే విధంగా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్ గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. రొట్టెల పండుగ కారణంగా నిజమైన పండుగ కనిపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది పెద్దలు బారాషహిద్ దర్గా కోసం కృషి చేశారన్నారు. మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి దర్గా పండుగను ఘనంగా నిర్వహించారని ప్రశంసించారు. రాష్ట్రం ఆర్థికంగా నష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి రొట్టెల పండుగకు సహకరించడం గొప్ప విషయమన్నారు. వర్చువల్ గా పండుగను ముఖ్యమంత్రి పర్యవేక్షించారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రొట్టెల పండుగకు కృషి చేశారని గుర్తు చేశారు. తరువాత వచ్చిన ప్రభుత్వం రొట్టెల పండుగను విస్మరించిందని విమర్శించారు. చంద్రబాబు 20 కోట్లు మంజూరు చేస్తే... వైసిపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. అలాగే ప్రార్థన మందిరం నిర్మాణంకు 5 కోట్లు నిధులను వెంటనే చంద్రబాబు విడుదల చేశారన్నారు. భవిష్యత్‌లో రొట్టెల పండుగకు అంతర్జాతీయ గుర్తింపుగా మారుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ సేదు మాధవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరగాలి

**కలెక్టర్ తమీమ్ అన్సారియా**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)
జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్స్, ట్రెజరీ, ఆడిట్, ఎండోమెంట్స్ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె కరీం భాషా, జిల్లా ట్రెజరీ అధికారి జగన్నాధరావు, స్టేట్ ఆడిట్ ఆర్‌డిడి నాగ శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ అధికారి శంకర్ నారాయణరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో మీడియా యాజమాన్యాలు, ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- మీడియా రంగానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- విజయసాయిరెడ్డిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ప్రకాశం భవనం వద్ద ఏపిడబ్ల్యుజేఎఫ్, ఏపీజేఎఫ్, ఏపిఈజేయులు ధర్నా
- నిరసన ర్యాలీ, ప్రజా సంఘాలు సంఘీభావం, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)
మీడియా యాజమాన్యాలపై విలేకర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు యూనియన్ సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం ఏపిడబ్ల్యుజేఎఫ్, ఏపీజేఎఫ్, ఏపీఈజేయు ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సంఘీభావం తెలియజేశాయి. ధర్నా అనంతరం నిరసన ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్ అన్సారియాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపిడబ్ల్యుజేఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, వారధి ఎండి అజయ్ లు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసి, చూపించే మీడియా రంగాన్ని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యులు, వైసిపి నేత విజయ సాయిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి. డిమాండ్ చేశారు. రెండో సారి ఏ రాజకీయ నాయకుడు మీడియా రంగంపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా విజయసాయిరెడ్డిపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పత్రికా స్వేచ్ఛను హరించివేసేలా ఎవ్వరూ మాట్లాడినా ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మీడియాతో మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఏపిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు దిలీఫ్ మాట్లాడుతూ మీడియా యాజమాన్యాలు, ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయ సాయిరెడ్డిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏపి ఈజేయు రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి మాట్లాడుతూ మీడియా రంగంపై ఎవ్వరు అనుచిత వ్యాఖ్యలు చేసినా వారికి బుద్ధి వచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టివి5 స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, పి9 ఎండి కిరణ్, ఆర్టీవీ స్టాఫ్ రిపోర్టర్ శ్రీను, ఐన్యూస్ సుధాకర్, సూర్య స్టాఫ్ రిపోర్టర్ ఎం.శ్రీధర్, ఎంసీఏ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఫోటోగ్రాఫర్ అజయ్, కోటయ్య, సురేష్, రమణ, కోటేశ్వరరావు, సునీల్, బాబి, ప్రజాశక్తి నరసింహారావు, వసంత్ కుమార్, ఏపి ఈజేయు నాయకులు పల్లపు శేషుకుమార్, శ్రీసత్య శరత్, ఏడుకొండలు, షణ్ముఖ వెలుగు ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్, బొడ్డు శ్రీనివాసులు, కాలేషావలి, ఎస్‌కె హనుమాన్ భాషా, పి కొండలు, కళాంజలి సుబ్బారావు, బి. శ్రీనివాసులు, పి ప్రతాప్, రాఘవ, కె శివ, సుబ్బారావు, అశోక్, శ్రీనివాసచారి, వెస్పా, ఎస్కె భాష, అంగలకుర్తి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి సతీష్, పిడిఎస్‌యు నాయకులు రాజశేఖర్, సాయిన్ రెడ్డి, కెమెరామెన్ రాజు, సురేష్, బసవరాజు, ఎస్ కె హ్యూమన్ భాష, బి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 19)
సరైన పత్రాలు లేని వాహనాలను ఎస్ఐ మాధవరావు తనిఖీ చేశారు. ప్రతి రోజు ఈ చలానాలపై దృష్టి సారించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సరైన పత్రాలు లేని వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వాడైనా సరే ఉపేక్షించేది లేదని వాహనదారులకు ఎస్ఐ కే మాధవరావు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు వద్ద జగన్ ఆటలు సాగవు

**మంత్రి గొట్టిపాటి**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 19)
వినుకొండలో వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే దానిని ప్రభుత్వానికి ఆపాదిస్తారా అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. వివాదాన్ని రెచ్చగొట్టేందుకు వైసీపీ అధినేత జగన్ వినుకొండలో పర్యటిస్తున్నారన్నారు. హత్య రాజకీయాలకు పేటెంట్ వైసీపీదే అని విమర్శించారు. నిందితులు ఎవరైనా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని అన్నారు. చంద్రబాబు వద్ద జగన్ ఆటలు సాగవని తెలుసుకోవాలని హితవు పలికారు.

# 300 మంది విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

**పొదిలి అమృత కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహణ**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)
పొదిలి పట్టణంలోని అమృత కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం సన్ షైన్ పాఠశాలలో 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అమృత హాస్పిటల్ ఎండి వరికూటి భరత్ తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి వరకు 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శనివారం రెండు



నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు కూడా కంటి పరీక్షలు నిర్వహిస్తామని భరత్ అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రనాథ్ సన్ షైన్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, అమృత హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 19)
నెల్లూరులో శాకంబరిగా కొలువైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించారు. ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారికి సోమిరెడ్డి పూజలు నిర్వహించారు. శాకంబరి ఉత్సవం సందర్భంగా చేసిన ఏర్పాట్లు, విశేష అలంకరణలపై ప్రశంసలు కురిపించారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి అందరూ బాగుండాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆకాంక్షించారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం



(షణ్ముఖ వెలుగు, దక్కిలి, జులై 19)
వెంకటగిరి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 132 కెవి-33 కెవీ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తుల కారణంగా దక్కిలి, మోపూరు దగ్గవోలు మాటు మడుగు కమ్మవారిపల్లి, పలు గ్రామాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉందని దక్కిలి జేఈ అశోక్ తెలిపారు.

# దీక్ష విరమించిన డిపో ఉద్యోగ సంఘ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)
పొదిలి డిపో ఉద్యోగ వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా నిరాహార దీక్ష 5వ రోజు యు.నరసింహారావుని ఏ.జాలయ్య, సాంబ శివరావును, కె.హనుమంతరావు చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ తలపెట్టిన నిరాహార దీక్ష భాగంలో తమ మొదటి డిమాండ్ అయిన కండక్టర్ డ్యూటీ చార్ట్‌ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.

## విద్యార్థినీ, విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు టీడీపీ నాయకులు నోట్బుక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు తారా వాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆమె మాట్లా డుతూ కాలేజీకి ఎంతో మంచిపేరు ఉందని, దాన్ని మరింత పెంచే విధంగా మీ క్రమశిక్షణ ఉండాలన్నారు. కనుక విద్యార్థినీ, విద్యార్థులు తమ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉన్నప్పుడు తల్లిదండ్రులు ఎంతో ఆనందపడుతారన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రమైన నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ చంద్రశేఖరపురం**





**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, జులై 19)**

ప్రజలకు ప్రతిరోజు శుభ్రమైన నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ అన్నారు, శుక్రవారం ట్యాంకర్లు శుభ్రం చేసి బ్లీచింగ్ కలిపి క్లోరిన్ షేన్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు, చూద్దాం చేయని వాటర్ తాగడం వల్ల ప్రజలకు డయేరియా వంటి అతిసార వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పరిధిలోని ట్యాంకర్లను శుభ్రం చేసి డయేరియా అది శర వంటి వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు రాంప్రసాద్ తెలిపారు, ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, రోడ్డు వెంబడి కానీ రోడ్డుపై కాలువలో కానీ చెత్తాచెదారాలు ప్రజలు వేయవద్దని ఆయన తెలిపారు, గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకార అందించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం, సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కనిగిరి ఆర్డీవో



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)**

పొదిలి, కొనకనమెట్ల మండల తహసిల్దార్ కార్యాలయాలను మండలాల్లోని సచివాలయాలను శుక్రవారం కనిగిరి ఆర్‌డిఓ జాన్ ఇర్విన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది సర్టిఫికెట్ల విషయంలో ఎప్పటికప్పుడు పనిచేయాలన్నారు. కార్యాలయాలకు వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించనని రెండు మండలాల సిబ్బందిని హెచ్చరించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆర్‌డిఓ జాన్ ఇర్విన్ వెంట పొదిలి, కొనకనమిట్ల మండల తహసిల్దార్లు షేక్ మహమ్మద్ జియా, షేక్ సాజిదా, పొదిలి ఆర్ఐ కిలారి సుబ్బారావు, విఆర్ఓలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి రొట్టె పట్టుకున్న మంత్రి నారాయణ

# ప్రజలందరి పై అల్లాహ్ దయ ఉండాలి



- దర్గా అభివృద్ధి జరిగింది ఒక్క టీడీపీ హయాంలోనే
బారాషహీద్ దర్గా అభివృద్ధిని విస్మరించిన వైసీపీ ప్రభుత్వం
- రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా...
- దర్గా అభివృద్ధి కోసం సీఎం రూ.5కోట్లు మంజూరు
- అందరి సమన్వయంతోనే ముందుకెళుతాం
- రొట్టెలకి అశేషంగా తరలి వస్తోన్న భక్తులు
- రొట్టెల పండుగకి పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం
- ఏర్పాట్ల పై భక్తులందరూ సంతోషంగా ఉన్నారు
- రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- పాల్గొన్న జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, టీడీపీ ముఖ్య నేతలు

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జులై 19)**

నెల్లూరు బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ సందర్భంగా... స్వర్ణాల చెరువులో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ రాష్ట్రాభివృద్ధి రొట్టెను పట్టుకున్నారు. ఆంధ్రరాష్ట్రం బాగా అభివృద్ధి చెందడంతోపాటు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, మంత్రి ఆకాంక్షించారు. నెల్లూరు బారాషహిద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగలో శుక్రవారం ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి నారాయణ పాల్గొన్నారు. ముందుగా మంత్రి నారాయణకి దర్గా కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో నారాయణ పర్యటిస్తూ...భక్తుల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఏర్పాట్లు ఎలా ఉన్నాయని భక్తుల్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు చాలా బాగున్నాయని మంత్రికి భక్తులు తెలియజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎంపీ, టీడీపీ నేతలతో కలిసి మంత్రి నారాయణ రాష్ట్రాభివృద్ధి రొట్టెను పట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఈనెల 17వతేదీన ప్రారంభమైందన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పండుగకి భక్తులు అశేషంగా వస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వర్చువల్‌గా పండుగ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు...భక్తులతో మాట్లాడడం జరిగిందన్నారు. 2014కి ముందు బారాషహీద్ దర్గాలో డెవలప్ మెంట్ పూర్తిగా జీరో అన్నారు. ఇదే స్వర్ణాల చెరువులో లారీలు, కార్లు, బస్సులు శుభ్రం చేసుకునే వారని గుర్తు చేశారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో పవిత్రమైన ప్రదేశం బారాషహీద్ దర్గాని...ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రధానంగా దర్గా ఆవరణలో మరుగుదొడ్లు, ఘాట్, భక్తులకి అనేక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆనాడు దర్గాలో ప్రార్ధనా మందిరం నిర్మించాలని...రొట్టెల పండుగకి చంద్రబాబు వచ్చారని...అప్పుడే దర్గా అభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరు చేశారన్నారు. కానీ ఆ పనులను గత ప్రభుత్వం నిలిపి వేసిందన్నారు. ఈ రోజు జరిగిన వర్చువల్ కార్యక్రమంలో వెంటనే ఆ పనులను పూర్తి చేయాలని...అప్పుడే రూ. 5 కోట్ల రూపాయలను చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ, ప్రజలు, భక్తుల తరపున సీఎం చంద్రబాబుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎందుకంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అని...ఏ శాఖలోనూ పైసా లేదన్నారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి అతలాకుతలంగా ఉందన్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా రూ. 5 కోట్లు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడిన తరువాత... ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు, వక్ఫ్ బోర్డు సభ్యులు, నాయకులతో మాట్లాడి ఒక ప్రణాళికంగా ముందుకెళ్లి దర్గాని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. రొట్టెల పండుగకి తెలుగుదేశం ప్రభుత్వమే రాష్ట్ర పండుగగా చేసిందన్నారు. ఈ పండుగని ఇంటర్నేషన్ పండుగగా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. రొట్టెల పండుగపై భక్తులకి ఎంతో నమ్మకం ఉందన్నారు. వారి కోర్కెలు తీరడంతోనే ఏడాదికేడాది భక్తుల సంఖ్యలో గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.

తదనంతరం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ప్రశాంతిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు, కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పకడ్బందీగా నిర్వహించాలి

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 19)**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని 11వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించి పాఠశాలలోని విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారంగా సక్రమంగా పెడుతున్నారా? లేదా?అని విద్యార్థులను అడిగి తెలుసుకోగా సక్రమంగానే భోజనం పెడుతున్నారని విద్యార్థులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలోని పరిసరాలు అపరిశుభ్రను గుర్తించి ఉపాధ్యాయులపై ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని ఆవరణం అపరిశుభ్రంగా ఉంటే విద్యార్థులకు సీజనల్ వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించ కుంటే ప్రభుత్వమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉపాధ్యాయులకు హెచ్చరించారు. ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాల కంటే వసతుల్లో మరియు విద్యలో ప్రథమంగా ఉండటం గర్వకారణమన్నారు. విద్యార్థులకు ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకం కూడా ప్రతి విద్యార్థికి చేరే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరినారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా తయారయ్యి పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ఒక వరంగా మారతాయని అలాగే చదువుకు పేదరికం అడ్డు రాకుండా ఉండేవిధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి భోజనమును విద్యార్థులతో పాటు తిని సంతృప్తిగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కోటమిట్టలో ఘనంగా గంధ మహోత్సవం

**పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ**

**నారాయణకి ఘన స్వాగతం పలికిన**


**ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు**

**అమీనియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 19)**

నెల్లూరు జిల్లాలో విశిష్టంగా నిర్వహించే రొట్టెల పండుగలో ప్రధాన ఘట్టమైన గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కోటమిట్టలోని అమీనియా మసీదులో మత పెద్దలు... 12 బిందెలలో సాంప్రదాయ బద్ధంగా గంధం కలిపి ప్రత్యేక పూజలు చేశారు. బారాషహీద్ దర్గాలోని ఈద్గాలు, బారాషహిద్‌ల వీరత్వం, మహిత్యంపై ఫకీర్లు గానం చేస్తూ సాహస కృత్యాలు ప్రదర్శించారు. కడప దర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుసేనీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, బారా షహీద్ సమాధులకు గంధాన్ని లేపనం చేశారు. ఈ గంధ మహోత్సవానికి రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణకి, అజిజ్ కు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. అల్లాహ్ దయతో నెల్లూరు జిల్లాతోపాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయూర్ ఆరోగ్యాలు, అష్టైశ్వరాలతో జీవించాలని నారాయణ ప్రార్థించారు. గంధోత్సవానికి తరలివచ్చిన భక్తులతో దర్గా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. బారాషాహిద్ వద్ద గంధాన్ని అందుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు.

## సొంత నిధులతో చెట్లు తొలగింపు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)**

కాటూరివారిపాలెం గ్రామంలోని సచివాలయం వద్ద పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. పరిస్థితి తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు తమ సొంత నిధులతో శుక్రవారం వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కాటూరి హనుమంతరావు, మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను, నాయకులు కాటూరి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు డిఎల్పిఓలకు షోకాజ్ నోటీసులు

**జారీ చేసిన డిపిఓ ఉషారాణి**

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 19)

వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న సింగరాయకొండ మేజర్ పంచాయితీ కార్యాలయంపై విచారణ అధికారులుగా ఒంగోలు కనిగిరి డివిజన్ స్థాయి డిఎల్‌పిఓలకు జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి పై వారిని విచారణ అధికారులుగా నియమించడం జరిగింది. అయితే పై ఇద్దరు అధికారులు సమగ్ర నివేదిక సమర్పించక విచారణ సక్రమముగా నిర్వహించలేదని, ఆరోపణలు రావడంతో వెంటనే జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణిపై వారి ఇద్దరకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ విషయం జిల్లా ప్రభుత్వ శాఖల అధికార వర్గాల్లో చర్చి నీయాంసంగా మారింది. అవినీతి అధికారులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వస్తున్న నేపథ్యంలో వెంటనే పై వారికి నోటీసులు జారీ చేశారు. ఆవు గట్టును మేస్తే దూడ చేలో మేస్తుందా అన్న సామెతగా ఉంది అధికారుల విచారణ. ఏది ఏమైనప్పటికీ సింగరాయకొండ పంచాయితీ అవినీతి కార్యాలయంపై ఎంతమంది విచారణ అధికారులు మారిన వాస్తవ రిపోర్టు వస్తుందా అన్న విషయం కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారుతుంది.

# విద్యార్థులకు దాన గుణాలను అలవర్చాలి

### నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో తిరుపతి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 19)

చిన్ననాటి నుండే విద్యార్థిని, విద్యార్థులలో దానగుణాన్ని, సేవాభావాన్ని పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలవరచాలని తిరుపతి బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు బిజెపి తిరుపతిజిల్లా కార్యవర్గ సభ్యులు గురుదేవ్ జన్మదిన సందర్భంగా పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విచ్చేశారు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధనంగా ఆహ్వానించారు అనంతరం జన్మదినం జరుపుకుంటున్న గురుదేవ్ వారి సతీమణి విజయ, జిల్లాఅధ్యక్షులు చంద్రప్ప చేతుల మీదుగా నోటు పుస్తకాలు పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల అధ్యక్షులు పురుషోత్తం, ఓబీసీ జిల్లా కార్యదర్శి సిద్దులయ్య, మండల ఉపాధ్యక్షులు వయసు సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శులు పసుపులేటి ఆనంద్, సూర్యనారాయణ, మండల యువ మోర్చా కార్యదర్శి దిలీప్ రాయల్, సత్యవేడు మండల అధ్యక్షుడు ముని ప్రతాప్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వాసు, బిజెపి సీనియర్ నాయకురాలు సుబ్బ రత్నమ్మ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డక్కిలిలో సర్వసభ్య సమావేశం

### ముఖ్య అతిథిగా వెంకటగిరి సమన్వయకర్త కురుగొండ్ల రామకృష్ణ




(షణ్ముఖ వెలుగు, డక్కిలి, జులై 19)

తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండల అధ్యక్షులు గోను రాజశేఖర్, ఎంపీడీవో లీల మాధవి ఆధ్వర్యం లో తొలిసారిగా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ డక్కిలి మండలంలోని పలు శాఖ అధికారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ జరగలేదంటూ 2014-19లో జరిగిన కార్యక్రమాలు ఈరోజు ప్రజలకు అధికారులకు కనిపిస్తున్నాయని, గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి జరగలేదు కాబట్టే ప్రజలు తెలుసుకుని ఉమ్మడి ప్రభుత్వానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి డక్కీలు మండల అధ్యక్షులు గోను రాజశేఖర్, ఎంపీడీవో లీలా మాధవి, ఎమ్మార్వో శ్రీనివాస్ యాదవ్, వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి, దక్కిలి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ బిందు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ దామోదర్‌ను కలిసిన ఏపీయుడబ్ల్యూజె జిల్లా ప్రతినిధి బృందం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏ ఆర్ దామోదర్‌ను శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలో ఏపీయుడబ్ల్యూజె జిల్లా కమిటీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను మెరుగుపరచేందుకు తమవంతు సహకారాన్ని అందించడం జరుగుతుందని,అలాగే విధి నిర్వహణలో జర్నలిస్టులకు కూడా పోలీసు శాఖ సహకరించాలని యూనియన్ నాయకులు కోరగా,అందుకు స్పందించిన ఎస్పీ తప్పకుండా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ దామోదర్ ను కలిసిన వారిలో ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. సురేష్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి సురేష్ కుమార్ ,యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, జిల్లా కార్యదర్శి డి. కనకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళీ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు,కార్యదర్శి ఇ.శంకర్, కోశాధికారి జయరాం, ఐజేయు సభ్యులు కె.శ్రీనివాస్, యూనియన్ నాయకులు భేతాళము శ్రీనివాసు,పగడాల శ్రీనివాసరావు, ఇఫ్తేకర్ భాష తదితరులు ఉన్నారు.

# తోడేరు పంచాయితీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల పై అధికారులు ఉక్కుపాదం

### మాజీ మంత్రి కాకాణి కనుసన్నల్లో ఏర్పాటైన లేఅవుట్లపై అధికారులు కన్నెర్ర
### కేఆర్ఆర్ గార్డెన్స్‌లో ఆక్రమణలు తొలగింపు
### మాజీ మంత్రి కాకాణి ఇలాకాలో
### పుట్టగొడుగుల్లా వెలసిన అక్రమ లేఅవుట్లు
### దివంగత నేత కాకాణి రమణారెడ్డి పేరు పెట్టినా, ఆయన ఆత్మశాంతి చేనా
### కాకాణి రమణారెడ్డి పేరుతో ఉన్న
### గార్డెన్ లేఅవుట్‌లో బోర్డులు తొలగింపు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 19)

నుడా (నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) అధికారుల ఆదేశాలతో ఆక్రమణలు పంచాయతీ అధికారులు తొలగించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులతో సాగిపోయింది. పొదలకూరు అక్రమ లేఅవుట్లలో ఘోరాలు , నేరాలు ఉండేవని పలువురు అంటున్నారు. శ్రామిక నగర్ వద్ద అనాధీనంలో ఉన్న అక్రమ లేఅవుట్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ లేఅవుట్ లలో ఏర్పాటు చేసిన ప్లాట్ రాళ్లకు వైసీపీ పార్టీ రంగులు. ప్రభుత్వ భూమిలో లేఅవుట్ ఏమిటి.. ఇంత అరాచకమా అంటూ పలువురు విమర్శలు వినిపిస్తున్నాయి. కేఆర్ఆర్ గార్డెన్స్ లో కూలిన కాకాణి రమణారెడ్డి పేరుతో ఉన్న బోర్డ్‌లు చూసి, కొడుకు చేసిన తప్పులకు తండ్రి ఆత్మశాంతించేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. మొత్తం 52 అక్రమ లేఅవుట్లకు గాను, రెండో లేఅవుట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పొట్టేలువాగు ఆక్రమించి మరీ లేఅవుట్ వేసింది భూమాఫియా. ఇటీవల జిల్లా ఇరిగేషన్ అధికారుల పరిశీలనలో పొట్టేలువాగు ఆనవాలు గల్లంతయిందంటున్నారు.

అన్నీ లేఅవుట్లపై చర్యలు తీసుకోమంటున్న పట్టణ ప్రజలు కోరుతున్నారు. భూమాఫియా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాం, కానీ ఇటివంటి ప్రభుత్వం ఎప్పుడైనా చూశామా అంటున్నారు.

# క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ కాకాణి

### - పాపాలతో కళ్ళు మూసుకుపోయిన కాంతారా విలన్ కాకాని
### - పవన్ కళ్యాణ్ పేరు ఉచ్చరించే అర్హత స్థాయి కూడా కాదు నీది
### - గిరిజన మహిళా సర్పంచ్ సంతకాలను ఫోర్జరీ చేసి గ్రామాలకు రావాల్సిన కోట్లాది నిధులు దుర్వినియోగం చేశారు
### - జనసేన నాయకులు గునుకుల కిషోర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 19)




గిరిజన మహిళా సర్పంచి సంతకాలను ఫోర్జరీ చేసి గ్రామాలకు గ్రామాలకు రావాల్సిన కోట్లాది నిధులు దుర్వినియోగం చేశారని, పవన్ కళ్యాణ్‌కి గిరిజన మహిళా సర్పంచి రాసిన లేఖపై జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో గునుకుల కిషోర్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. నేనే గెలవాలి అని కాకుండా అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అందరం కలిసి పనిచేయాలని పవన్ కళ్యాణ్ కోరుతుంటే, గిరిజన మహిళా సర్పంచి తన సంతకాలను ఫోర్జరీ చేశారని పవన్ కళ్యాణ్‌కి ఫిర్యాదు చేశారు. ముందు వీటి పై స్పందించండి కాకాణి అన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా తొమ్మిది నెలల కిందట తప్పిపోయిన మహిళను తొమ్మిది రోజుల్లో చేధించేలా చేశారు పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల జరిగిన మానభంగం కేసులో దోషులు కూడా మైనర్లు అవ్వడంతో వారి విషయంలో చట్టం ఏ విధంగా చెప్తుందో చూసి శిక్షణ అమలుపరచండని చెప్పిన పవన్ కళ్యాణ్ గురించి కాకాణి మాట్లాడే విధానం మీ చేష్టలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఆడపిల్ల అర్ధరాత్రి ఒంటరిగా తిరగలిగినప్పుడు స్వాతంత్రం వచ్చినట్లు అనే మహాత్మా గాంధీ అన్న ఆ రోజుల్లో ఇటువంటి వ్యక్తులు ఉండి ఉంటే వాటిని వక్రీకరించేవారేమోనన్నారు. గత ఐదేళ్ల దరిద్రపు వైసీపీ పరిపాలనలో ఉమెన్ ట్రాఫికింగ్ పెరిగిపోయిందన్నారు. ఆడపిల్ల అదృశ్యం కేసులు 30000 పై దాటాయి. ఆడపిల్లలను తాకాలంటే భయపడేలా చట్టాలు తీసుకొస్తానని పవన్ కళ్యాణ్ చెప్తుంటే, ఆడవాళ్లను చూడాలంటే భయమేస్తుందని కాంతారా విలన్ నాటకాలు కాకాణి ఆడుతాడన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి కేవలం 60 రోజులు కూడా దాటలేదు కచ్చితంగా కూడా ఆడబిడ్డల విషయంలో ఇప్పుడున్న శిక్షలు సరిపోవు, మరింత కఠినంగా అమలయ్యే విధంగా పవన్ కళ్యాణ్ చూసుకుంటారన్నారు. మీ ఫోర్జరీ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దుర్మార్గాల గురించి జవాబివ్వండని ప్రశ్నించారు. మీరు చేసిన దుర్మార్గ పనులన్నీ కూడా ప్రజలకు ఇంకా గుర్తున్నాయి వాటిని కూడా మీరు సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజలకు కల్తీ మద్యం అమ్మిన విషయంలో గానీ కోర్టులో ఫైల్ మిస్సింగ్ అయిన విషయంలో కానీ మొన్న అక్రమ మైనింగ్‌లో అడ్డుపడిన ప్రజాప్రతినిధులపై ఎవరితో అయితే అడ్డు కలిపారో అవన్నీ కూడా ప్రజలు గమనించి మీకు సరైన బుద్ధి చెప్పారన్నారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత స్థాయి రెండు మీకు లేవు మరొక్కసారి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే ఖబడ్దార్ అన్నారు. జనసైనికులు తిరుగుబాటుకు నియోజకవర్గం వదిలి పారిపోవాల్సి వస్తుందన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కృష్ణారెడ్డి ఏటూరి రవికుమార్, కాకు మురళిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిసిపియన్‌డిటి చట్టం నిబంధనలకు లోబడి స్కాన్ సెంటర్స్ పనిచేయాలి

### మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని వివిధ స్కాన్ సెంటర్స్‌ను మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు శుక్రవారం సందర్శించారు. ఈ స్కాన్ సెంటర్స్ యాజమాన్యం తప్పకుండా పి.సి.పి.యన్ .డి.టి చట్టం నిబంధనలకు లోబడి నిర్వహించాలని అట్లు నిర్వహించని స్కాన్ సెంటర్స్‌పై చట్టరీత్య తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి స్కాన్ సెంటర్ నందు విధిగా స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రిసెప్షన్, స్కాన్ రూమ్ నందు ప్రజలకు కనిపించు విధముగా ఉండాలన్నారు. స్కాన్ రూమ్ నందు ఎటువంటి దేవుడు బొమ్మల ఎకాని చిత్రములు కానీ ఉంచరాదన్నారు. స్కాన్ రూమ్ బయట లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్టరీత్య నేరమని బోర్డును తెలుగు , ఇంగ్లీష్‌ను ఎరుపాటు చేయాలన్నారు. అదేవిధంగా పి.సి.పి.యన్ .డి.టి చట్టంకు సంబంధించిన ఐ.ఇ.సి. మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్ బాషలలో ప్రజలకు చదువుకొనేందుకు అందుబాటులో అమర్చాలన్నారు. నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన వైద్యులు, సిబ్బంది వివరములు అందుబాటులో ఉంచాలన్నారు. ఇందులో ఏమి అయినా మార్పులు ఉన్నట్లు అయితే పి.సి.పి.యన్ .డి.టి చట్టం ప్రకారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖఅధికారి, చైర్మన్ పి.సి.పి.యన్ .డి.టి చట్టం జిల్లా రిజిస్ట్రేషన్ వారి అనుమతి పొందాలన్నారు. స్కాన్ తీయించుకున్న వ్యక్తుల వివరములను ప్రతి రోజు ఫామ్ యఫ్ నందు పూరించి పి.సి.పి.యన్ .డి.టి. వెబ్ పోటర్ నందు అప్ లోడ్ చేయాలన్నారు. హార్డ్ కాపీలను అధికారులు తనిఖీలకు వచ్చిన అప్పుడు వారికి అందుబాటులో ఉంచాలన్నారు. స్కాన్ సెంటర్స్ యొక్క ఐదేళ్ల రిజిస్ట్రేషన్ కాలం ముగియడానికి ఒక నెల ముందుగా రెన్యూవల్‌కు జిల్లా పి.సి.పి.యన్ .డి.టి చట్టం జిల్లా రిజిస్ట్రేషన్ వారికి పి.సి.పి.యన్ .డి.టి వెబ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. అలా అనుమతి పొందకుండా స్కాన్ సెంటర్ నడుపుతున్న వారిపై చట్టరీత్యా తగు చర్యలు గైకొనబడునని తెలిపారు. కార్యక్రమంలో ఉప మాస్ మీడియాఅధికారి సరోజినీ, డాక్టర్ సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# అనాది నుంచి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మం





### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి
### రాంపురంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, ప్యాపిలి, జులై 19)

సృష్టి ఆరంభం నుండి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మమని, సమాజాన్ని అంతటినీ కలిపి ఉంచేదే ధర్మమని మన మహర్షులు ఆచరించి మనకు అందించిన ఈ ధర్మమే శ్రేష్ఠమైన దర్మమని తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ప్యాపిలి మండలం, రాంపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు సనాతన ధర్మాన్ని గురించి వివరించారు. గత నాలుగు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డాక్టర్ దేవి దయానంద్ సింగ్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. గోపూజ, కుంకుమార్చనలు అర్చకులు లింగేశ్వర, కంచి రాంప్రతాప్ భక్తులందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండలాద్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ఎస్.నాగిరెడ్డి, కృష్ణమూర్తి, ఆదినారాయణ, మనోహర్, నరేశ్, ఓబుల రెడ్డి , శ్రీనివాసులు, రంగన్న రమేశ్, జయరంగయ్య, నాగభూషణంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ గ్రామాల నుంచి కూడా పాల్గొన్నారు. భక్తులకు మహా ప్రసాదం ఏర్పాటు చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com